



[కొన్ని కథలు చదువుతే మనసంతా వికలమయిపోయి మరి ముందుకు సాగ బుద్ధి వేయదు. కొన్ని కథలు, చదువుతూ ఉండగానే ఆహ్లాదకరమైన భావన పొంది పూర్తవగానే, "ఆహా ఎంత చక్కటి ముగింపు" అనిపించేలా వుంటుంది. అలాంటి కథలు చాలా అరుదుగా లభిస్తాయి. అలా వ్రాయగలిగే వాళ్ళు కూడా అరుదే. వారిలో ఒకరు శంకరమంచి పార్థసారథి.]

**ఆ రోజు రాత్రి...అతడు** అసహనంగా వున్నాడు. అసౌకర్యంగా వున్నట్టు ఏంచెయ్యాలో తోచనివాడిలా దిక్కులు చూస్తున్నాడు. వుండి వుండి పచార్లు చేస్తున్నాడు. చటుక్కున సోఫాలో కూర్చోబోతున్నాడు. వెంటనే మళ్లీ లేచి పచార్లు...

అతడు సోఫాలో కూర్చుని భార్య రాసిన ఉత్తరాన్ని చేతిలోకి తీసుకుని మరోసారి దీక్షగా చదివాడు.

*"మా నాన్నగారి ఆరోగ్యం కుదుటపడకపోవటం వల్ల ఇంకా ఆస్పత్రిలోనే వున్నారు. అమ్మ కూడా దిగులు వల్ల నలతగా వుంది. అందువల్ల మరొకవారంరోజులు వుండమని ప్రతిమాలారు. కాదనలేకపోయాను. అందువల్ల ముప్పైఫ తారీఖున బయల్దేరి వస్తాను. కోప్పడకండి. బాబిగాడిఅల్లరి...*

అతడా ఉత్తరాన్ని పూర్తిగా చదవకుండానే కోపంగా విసురుగా టీపాయి పైకి విసిరాడు. మళ్లీ లేచి కోపంగా పచార్లు చెయ్యటం మొదలెట్టాడు. "ఛ! ఛ! ఎప్పుడూ ఇంతే. చెప్పిన సమయానికి వచ్చే అలవాటేలేదు" అని తనలో తాను గొణుక్కుంటున్నాడు.

భార్య పుట్టింటికివెళ్ళిన గత ఇరవై రోజులుగా ప్రతిరోజు, ప్రతిగంట, నిమిషం, ఆమె రాకకోసం ఎదురు చూసి తీరా వస్తానన్న రోజుకి భార్య రాకపోగా, మరో పది

